

తొమ్మిది రోజులు ఆనందంగా..



సిరిసిల్ల టౌన్: బతుకమ్మ ప్రకృతి స్వరూపం. అశ్వీయుజ మాసంలో ప్రతి పచ్చదనం, పూలవనం లా మారుతుంది. అందుకు విరివనాల పూలతో గౌరమ్మను తయారు చేసి లయబద్ధంగా ఆడుతూ..పాడుతూ..బతుకమ్మ దేవతలను మహిళలు కొలుస్తారు. ఈ పండగ వచ్చిందంటే మా కాలనీల్లో మహిళలంతా ఐక్యతతో పండుగను జరుపుకుంటాం. బతుకమ్మ పండగ రోజులన్నీ సిరిసిల్లలో జోష్ నెలకొంటుంది. – నీల వైష్ణవి, సిరిసిల్ల

కోలాటం, ఉయ్యాల పాటలంటే ఇష్టం



సిరిసిల్ల టౌన్: గడ్డిపూలను గౌరమ్మగా కొలిచే గొప్ప సంస్కృతి బతుకమ్మ పండుగ. ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తూ ఉండేవారు బతుకమ్మ పండుగ వచ్చిందంటే వచ్చి చేరుతారు. వాడవాడలా ప్రత్యేకమైన అలంకరణతో పండుగ రోజులన్నీ కళకళలాడుతాయి. బతుకమ్మ పాటు కోలాటం, ఉయ్యాల పాటలు అంటే ఇష్టం. – ఐరెడ్డి, సంజన, సిరిసిల్ల

సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



ముస్తాబాద్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ. పూలతో పూలనే పూజించే అరుదైన పండగ ఈ బతుకమ్మ ఒక్కటే. తొమ్మిది రోజులపాటు మహిళలంతా ఒక్కచోట చేరి ఎంతో సంబరంగా జరుపుకునే బతుకమ్మ పండగ అంటే ఎంతో గౌరవం. ఏడాదికోసారి వచ్చే ఈ పండుగతో ఆటపాటలతో పల్లెలు మురిసిపోతాయి. – బాలసాని రాజ్యలక్ష్మి, ముస్తాబాద్

క్లుప్తంగా

లక్కీ డ్రా విజేతలకు బహుమతులు

వేములవాడఅర్బన్: ఆర్టీసీ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు గిఫ్ట్ స్కీం ప్రవేశపెట్టినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. మహిళలు బస్సు టికెట్ వెనుకలా ఫోన్‌నంబర్, పేరు రాసి బాక్స్‌లో వేయనున్నారని, ప్రతి 15 రోజులకోసారి డ్రా తీసి విజేతలను ఎంపికచేయనున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా శుక్రవారం వేములవాడ బస్టాండ్‌లో సెప్టెంబర్ 15నుంచి 30 వరకు వేములవాడన నుంచి సికింద్రాబాద్ వరకు డీలక్స్ బస్సులో ప్రయాణించిన మహిళా ప్రయాణికులను ముగ్గురిని లక్కీ డ్రాలో ఎంపిక చేసినట్లు తెలిపారు. మొదటి బహుమతి భవానీ, రెండో బహుమతి నిమ్మ లావణ్య, మూడో బహుమతి పూజిత ఎంపికయ్యారు. డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో లక్కీడిప్ తీసి కరీంనగర్ రీజనల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. డిపో మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి కృషిచేయాలి



ఏఎంసీ డైరెక్టర్లను సన్మానిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఏఎంసీ డైరెక్టర్లు రైతులకు అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికి కృషి చేయాలని మండలరెడ్డి సంఘం అధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి అన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఏఎంసీ డైరెక్టర్లు ముత్యాల సత్యంరెడ్డి, కొంగరి కృష్ణారెడ్డి, జంగా శ్రీకాంత్‌రెడ్డి, మర్రి నారాయణరెడ్డి, పొన్నాల తిరుపతిరెడ్డి, గుల్లపల్లి లక్ష్మారెడ్డిని శుక్రవారం మండలకేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తే గుర్తింపు లభిస్తుందన్నారు. రెడ్డి సంఘం నాయకులు తిరుపతిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, జంగా బాల్‌రెడ్డి, వంగ గిరిధర్‌రెడ్డి, మోతె లక్ష్మారెడ్డి, చందుపట్ల రాంరెడ్డి, సత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చర్యలు

బోయినపల్లి: మండలంలోని తడగొండలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న జేసీబీని సీజ్‌చేసి రూ.5వేలు జరిమానా విధించినట్లు తహసీల్దార్ పుష్పలత శుక్రవారం తెలిపారు. అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

జాగ్రత్తలు తీసుకోవాలి



వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని శుక్రవారం మండల ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతి రెడ్డి పరిశీలించారు. గ్రామాల్లో జ్వర పీడితులను గుర్తించి ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం రంగంపేటలో స ద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి పురుషోత్తం, ఏఎన్ఎం మంజుల, ఆశ కార్యకర్తలు జీపీ సిబ్బంది ఉన్నారు.

నలుగురు బైండోవర్

వేములవాడరూరల్: వేములవాడ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన నలుగురు యువకులను తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు రూరల్ ఎస్సై మారుతి తెలిపారు. హైదరాబాద్‌లో చదువుకుంటున్న యువకుల మధ్య గొడవలు రాగా వాట్సాప్ గ్రూపులో దసరాకు గ్రామానికి వచ్చిన తరువాత అంతు చూస్తామని ట్రోల్ చేశారు. పోలీసులు నలుగురు యువకులను అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చి బైండోవర్ చేసినట్లు తెలిపారు.

ఒకేసారి మూడు ప్రభుత్వ కొలవులు



వినయ్ కుమార్

తంగళ్లపల్లి: మండలంలోని నేరెళ్ల గ్రామానికి చెందిన కోల వినయ్‌కుమార్ ఒకేసారి మూడు ప్రభుత్వ కొలవులు సాధించాడు. పౌర సరఫరాల అధికారి తన మామ పసుల స్వామిని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నించగా ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ నియామక ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ సోషల్ జిల్లా 10వ ర్యాంకు, ఎస్జీటీ జిల్లా 38వ ర్యాంకు, హాస్టల్ వెల్ఫేర్ అధికారి జోనల్ 58వ ర్యాంకు సాధించారు. గ్రూప్1 ఉద్యోగమే లక్ష్యంగా చదువుతున్నట్లు పేర్కొన్నారు. వినయ్‌ను స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు.

విరాళం అందజేత

ఇల్లంతకుంట : ఇల్లంతకుంట, వంతడుపుల, కందికట్కూర్ గ్రామాల్లో దుర్గాదేవి మండపాల వద్ద పూజా సామగ్రికోసం భేంద్రం తిరుపతి రెడ్డి రూ.15వేలను మండపాల నిర్వాహకులకు విరాళంగా అందజేశారు. రవీందర్ రెడ్డి, అనిల్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్‌లో పూజలు చేస్తున్న మహిళలు



సిరిసిల్ల కల్చరల్ : అన్నదానం ప్రారంభిస్తున్న పూర్ణచందర్



తంగళ్లపల్లి: దుర్గాదేవి మండపంలో పూజలు



కోనరావుపేట: సుద్దాలలో బాలాత్రిపుర సుందరి అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారు



బోయినపల్లి: తడగొండలో..



రుద్రంగిలో మహిళల కుంకుమ పూజలు

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

సిరిసిల్లటౌన్: పట్టణంలోని అన్ని దుర్గామాత మండపాల్లో శుక్రవారం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తులు తరించారు. పలు మండపాల్లో సామూహిక కుంకుమార్చనలు, ఒడిబియ్యం కార్యక్రమాలు జరగగా పెద్దసంఖ్యలో సుహాసినిలు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. మహాన్నదానం నిర్వహించారు. పట్టణ ప్రముఖులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల కల్చరల్: దేవీ శరన్నరాత్రి ఉత్సవాలలో భాగంగా మార్కెట్ ఏరియాలో శ్రీ తుల్జా భవాని సేవా సమితి సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమితి గౌరవ అధ్యక్షుడు, మునిసిపల్ మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీరాముల రవీందర్, కమిటీ సభ్యులు సాప పురుషోత్తం, బత్తుల శంకర్, గజభీంకార్ నారాయణ, అన్నల్ దాస్ సాయిలు, అన్నల్ దాస్ బలరాం, వలుస చంద్రశేఖర్, చిలుక శ్రీనివాస్, వలుస లక్ష్మణ్, వాసాల లక్ష్మీనారాయణ, తీగల రాజు గౌడ్, స్థానికులు పాల్గొన్నారు.

వేములవాడ: పట్టణంలోని గాంధీనగర్ పంచముఖ హనుమాన్ ఆలయం వద్ద ఆంజని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండో రోజు అమ్మవారు



సిరిసిల్ల టౌన్: మార్కండేయ వీధిలోని దుర్గామాత మండపంలో పూజలు చేస్తున్న నాయకులు

బ్రహ్మచారిణి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు శివ శంకరాచారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని యూత్ సభ్యులు నిర్వహించారు.

గాయత్రి అవతారంలో..

ముస్తాబాద్: మండలంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా రెండోరోజు శుక్రవారం దుర్గాదేవి భక్తులకు గాయత్రి మాతా అవతారంలో దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు.

బోయినపల్లి: మండలంలోని తడగొండ, బోయినపల్లి, వెంకట్రావుపల్లి, కొదురుపాక తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో భవాని



వేములవాడ: పూజలు చేస్తున్న భక్తులు

దీక్షా స్వాములు ప్రత్యేక పూజలు చేశారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని దుర్గాదేవి మండపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

రుద్రంగి: దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద కుంకుమపూజ నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని గ్రామాల్లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు బాలాత్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చారు.

మూడోరోజు బతుకమ్మ సంబరాలు



సిరిసిల్ల టౌన్ : న్యాక్ సెంటర్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో మూడోరోజు శుక్రవారం బతుకమ్మ పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. మహిళలు అందంగా బతుకమ్మలు పేర్చి కాలనీల్లో ఆటపాటలతో అలరించారు. సిరిసిల్ల మానేరు నదిలో నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. సిరిసిల్ల న్యాక్ ట్రైనింగ్ సెంటర్లో వేడుకలు ఆకట్టుకున్నాయి.

వేములవాడ: పట్టణంలోని మహిళలు రాజన్న ఆలయంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ధర్మగుండంలో నిమజ్జనం చేశారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి అధ్యాపకులు బతుకమ్మ ఆడారు. ప్రిన్సిపాల్ వనజ కుమారి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వేములవాడ : రాజన్న ఆలయ ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు, అధ్యాపకులు

ఆస్పత్రిలో కార్మికులను వేధించొద్దు



సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

సిరిసిల్లటౌన్: జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులు, సెక్యూరిటీ గార్డులను కొందరు సిబ్బంది వేధింపులకు గురిచేస్తున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కార్మికులపై నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, ఆస్పత్రిలో పడకలకు అనుగుణంగా సిబ్బంది సంఖ్యను పెంచాలని, పెండింగ్ వేతనాలను వెంటనే అందించాలని కోరారు. అన్నల్ దాస్ గణేశ్, పద్మ, దేవలక్ష్మి, నాగమణి, తిరుపతి, దేవరాజు, లలిత పాల్గొన్నారు.

మానేరు నిండినా కరువే !

- వానాకాలానికి విడుదల కాని నీరు
- అదను దాటాకా కురిసిన వర్షాలు
- బీళ్లుగానే ఆయకట్టు భూములు
- యాసంగి సాగుకు ఢోకా లేదు

గంభీరావుపేట: ఎగువమానేరు పొంగి ప్రవహిస్తున్నా ఆయకట్టు భూములు బీళ్లుగానే ఉన్నాయి. వర్షాలు అదును దాటాక కురవడంతో నార్లు పోసుకున్న రైతులు నాట్లు వేసుకోలేక పోయారు. ఫలితంగా నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టు పరిధిలోని అత్యధిక ఆయకట్టు భూములు బీళ్లుగానే మిగిలిపోయాయి. బోరుబావులు, వ్యవసాయబావులు ఉన్నరైతులు మాత్రమే పంటలు సాగుచేస్తున్నారు.

మూడు మండలాలు.. 10వేల ఎకరాలు

గంభీరావుపేట మండలం నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టు పరిధిలోని గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల్లో 10వేల ఎకరాల ఆయకట్టు భూమి ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు పోటెత్తి ప్రాజెక్టు నిండింది. అయితే అదును దాటాక వర్షాలు కురవడంతో చేసేదేమి లేక రైతులు పొలాలను బీళ్లుగా పెట్టుకోవాల్సి వచ్చింది. వ్యవసాయ, బోరుబావులు ఉన్న రైతులు వాటిని ఆధారం చేసుకొని అక్కడక్కడ పంటలు సాగు చేసుకుంటున్నారు.

ఒక్క రోజులోనే నిండిన ఎగువమానేరు

వానలు పడక.. కరువు పరిస్థితి ఏర్పడిందని అందరూ భావిస్తున్న సమయంలో అల్పపీడన ప్రభావంతో కురిసిన వానలతో ఒక్క రోజులోనే ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొర్లింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 31 అడుగులు కాగా.. వానాకాలం ప్రారంభం నాటికి ప్రాజెక్టులో కేవలం 8 అడుగుల నీరు మాత్రమే ఉంది. ప్రాజెక్టుకు జీవనాధారమైన పాల్వంచ, కూడవెల్లి వాగుల నుంచి వరదనీరు భారీగా వచ్చి చేరింది.



బీళ్లుగానే భూములు



నర్మాల ఎగువమానేరు జలాశయం

యాసంగికి ఢోకా లేదు..

వానాకాలం పంట పోయినా యాసంగి సాగుకు ఢోకా లేదని రైతులు భావిస్తున్నారు. గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాల్లో దాదాపు 10వేల ఎకరాలకు సాగునీరందనుంది. ఏటా డిసెంబర్‌లో కుడి, ఎడమ ప్రధాన కాల్వల ద్వారా నీటి విడుదల చేస్తారు. ఈసారి కూడా అదే సమయంలో నీటి విడుదల చేయనున్నారు.

బీడుగానే ఉంది



వానలు సమయానికి కురవలేదు. పొలాలన్నీ బీళ్లుగానే ఉన్నాయి. మానేరు నిండినా వానాకాలం కరువు పరిస్థితులు వచ్చాయి. దేవుని దయతో ఆలస్యంగానైనా వానలు పడ్డాయి. ప్రాజెక్టు నిండింది.

– గొర్రె వెంకటి, ఆయకట్టు రైతు, నర్మాల

యాసంగికి సాగు నీరందిస్తాం



ప్రాజెక్టు ప్రస్తుతం పూర్తిస్థాయిలో నిండింది. యాసంగికి ఆయకట్టు భూములకు సాగునీరందిస్తాం. డిసెంబర్ మూడో వారంలో కాల్వల ద్వారా నీరు విడుదల చేయడానికి కార్యాచరణ రూపొందిస్తున్నాం.

– అమరేందర్‌రెడ్డి, ఇరిగేషన్ ఈఈ



వేములవాడరూరల్: వేములవాడ మున్సిపల్ పరిధి హన్మక్కపల్లి ప్రధాన రోడ్డు పక్కన విద్యుత్ స్తంభం ఒకేవైపు వంగి ప్రమాదకరంగా ఉంది. ఈరోడ్డు గుండా నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. కొన్నినెలలుగా అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ప్రమాదం జరగకముందే అధికారులు దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
సెస్ ఏఈ, సిద్ధార్థ, వేములవాడ ఫోన్ నంబర్ : 9440814075

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

మాదిగలను మోసం చేసిన సీఎం



సిరిసిల్ల అర్బన్: సీఎం రేవంత్‌రెడ్డి మాటతప్పి మాదిగలను మోసం చేశారని రాష్ట్ర నాయకుడు ఆవునూరి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆగస్టు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు సీఎం విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈనెల 9న అన్నిజిల్లాల్లో అంబేడ్కర్ విగ్రహాల నంచి కలెక్టర్ కార్యాలయాల వరకు నల్ల జెండాలతో నిరసన తెలుపుతామన్నారు. ఈనెల 15 ఎమార్పీఎస్, అన్ని అనుబంధ సంఘాలతో రాష్ట్ర సదస్సు నిర్వహించి ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు గుండ థామస్ మాదిగ, మంగల్ చంద్రమౌళి మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపూర్ లక్ష్మణ్, పసుల భేష్, రాజన్న, రవి, బాబు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

వేములవాడ: న్యాయవాదులపై పోలీసుల దాడులను నిరసిస్తూ వేములవాడ కోర్టు గేటు ఎదుట శుక్రవారం న్యాయవాదులు నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. అడ్వకేట్లు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్‌గౌడ్, పిట్టల మనోహర్, రజనీకాంత్, ప్రశాంత్, సంపత్, నక్క దివాకర్, అంజయ్య, భాను, పురుషోత్తం, శ్రీనివాస్, అనిల్, అభిలాష్, శంకర్, దేవయ్య తదితరులు ఉన్నారు.

దుబాయ్‌కి ప్రభుత్వవిప్

వేములవాడ: ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం రాత్రి దుబాయ్ బయలుదేరి వెళ్లారు. దుబాయ్‌లో నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పాల్గొని, సోమవారం తిరిగి రానున్నారు.

ఒకేరోజు ఐదు ఎల్‌వోసీలు మంజూరు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో నియోజకవర్గం, జిల్లా పరిధిలో ఒకేరోజు రూ.11 లక్షల విలువతో కూడిన 5ఎల్‌వో సీలను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పోలీసులకు బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

సిరిసిల్ల అర్బన్: సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌పై కొందరు కావాలని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని శుక్రవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐకి బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు రవి గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మధు, గంగాధర్, వేణుగోపాల్ రావు, మల్లా రెడ్డి, నవీన్ రావు ఉన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

గంభీరావుపేట: మండలంలోని ముస్తఫానగర్ గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కన్వీనర్ మల్లారపు సంతోష్‌రెడ్డి, నా యకులు రాజిరెడ్డి, కృష్ణకాంత్ యాదవ్, ప్రశాంత్‌రావు, శివంది నారా యణ, కొక్కు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలపై పోరాడాలి

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేయాలి
- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుటు స్కైలాబ్ బాబు



నిమ్మపల్లిలో మాట్లాడుతున్న నాయకులు

కోనరావుపేట: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ విధానాలు వ్యాపారవేత్తలకు కొమ్ముకాసేలా ఉన్నాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్కైలాబ్‌బాబు విమర్శించారు. మండలంలోని నిమ్మపల్లిలో శుక్రవారం సీపీఎం మహాసభ నిర్వహించారు. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయాలని కోరారు. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క వాగ్దానం సంపూర్ణంగా అమలు కావడం లేదన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి భూషణ్ రమేశ్ మాట్లాడుతూ నిమ్మపల్లిలో మల్లన్నగుట్టలో పట్టా పాసుబుక్కులు ఇచ్చి ఆ రైతులకు భూమి లేకుండా చేశారన్నారు. పాసుబుక్కులు ఉన్న రైతులకు భూమి చూపించాలని డిమాండ్ చేశారు. గుడ్డేలుగుల బోడులు 30 ఏళ్ల కిందట పోడు చేసుకున్న పేదలకు అటవీహక్కుల చట్టం ప్రకారంగా హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు జవ్వాజి విమల, బడుగు రాములు, పూజాం జన, రాజయ్య, సామల దేవయ్య, లచ్చయ్య, జవ్వాజి లక్ష్మి, మ్యాదరి దేవేంద్ర, జవ్వాజి శారద, పూజం నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

346 మంది సర్టిఫికెట్ల పరిశీలన

సిరిసిల్లఎడ్యుకేషన్: ఉపాధ్యాయ నియామకల్లో భాగంగా శుక్రవారం 346 మంది సర్టిఫికెట్లను పరిశీలించినట్లు డీఈవో రమేశ్‌కుమార్ తెలిపారు. శనివారం మరో 32 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉందని, సాయంత్రం వరకు పరిశీలన కొనసాగుతుందని పేర్కొన్నారు.

కలెక్టర్‌కు విజ్ఞప్తి

ముస్తాబాద్: డీఎస్సీ హిందీ పండిట్ ఉపాధ్యాయ నియామకాల్లో హిందీలో డిగ్రీ చేసిన అభ్యర్థులకు అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో డీఎస్సీ సర్టిఫికేషన్ వెరిఫికేషన్‌లో అధికారులు ఎంఏ హిందీలో పీజీ చేసిన వారికి అవకాశం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. డిగ్రీలో హిందీ సబ్జెక్ట్ సెకండ్ లాంగ్వేజ్ చదివి హెచ్‌పీటీ చేసిన వారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీనిపై జిల్లా అధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు.